




# కరపత్రం

SINCE 2014

సోమవారం అక్టోబరు 06 2025 సంపుటి :2 సంచిక :3 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## కోళ్లు.. గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా.. కులగణనపై డీకే

కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు.

- గడువు సమీకరణ: కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి మరో మూడు రోజులే (అక్టోబర్ 7 నాటికి) మిగిలి ఉండటంతో అధికారులు సర్వేను వేగవంతం చేశారు.
- ఉపముఖ్యమంత్రి సూచనలు: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సర్వేకు వెళ్లే అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు.
- వ్యక్తిగత ప్రశ్నలపై నిషేధం: ప్రజలను వారికున్న కోళ్లు, గొర్రెలు, మేకలు, బంగారం వంటి వ్యక్తిగత వివరాలు, ఇతర పంచుకోలేని ప్రశ్నలు అడగవద్దని డీకే శివకుమార్ సూచించారు.
- సర్వే స్వభావం: సర్వే చేస్తున్న అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందినవారని ఆయన పేర్కొన్నారు.
- 2015లో జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన జరిగింది.
- ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తి నివేదిక తయారుచేసి గత ఏడాది ప్రభుత్వానికి సమర్పించారు.
- నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కులగణనను చేపట్టింది.
- ప్రస్తుత సర్వే గడువు: ప్రస్తుత సర్వే సెప్టెంబరు 22న ప్రారంభమై, అక్టోబర్ 7న ముగియనుంది.



మిగతాది 2లో

## వాణిజ్య నౌక 'శివాలిక్'.. తొలిసారి విశాఖ పోర్ట్‌కు రాక



2లో

## నార్సింగిలో బీఎండబ్ల్యూ కారు బీభత్సం.. గాల్లోకి ఎగిరి పడిన మహిళ



2లో

## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ.. సిద్ధమైన ప్రభుత్వం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో రేపు(సోమవారం) విచారణ జరగనుంది. సుప్రీంకోర్టులో తమ వాదనలు బలంగా వినిపించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తరపున సింఘ్వి, దవే వాదనలు వినిపించనున్నారు. ఇద్దరు న్యాయవాదులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటికే మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఢిల్లీ ప్రయాణం అయ్యారు.

కాగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత బిల్లును గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఇలాంటి సమయంలో తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు.



మిగతాది 2లో

## బస్సు ఛార్జీలు పెంచితే బడుగుజీవులు ఎలా బతకాలి?

హైదరాబాద్: జంట నగరాల్లో బస్సు ఛార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. సిటీ బస్సు ఛార్జీలను ఏకంగా రూ.10 పెంచారని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారన్నారు. ఛార్జీల పెంపుతో ప్రతి ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు.



2లో

## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి

హైదరాబాద్: కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు.




2లో

## ముగిసిన దసరా సెలవులు.. విజయవాడ-హైదరాబాద్ హైవేపై వాహనాల రద్దీ



2లో

## హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం



2లో

## కాకా వెంకటస్వామి మాట ఇస్తే తప్పరు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



కాకా వెంకటస్వామి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ఆదివారం (అక్టోబర్ 05) హైదరాబాద్ రవీంద్ర భారతీలో ఏర్పాటు చేసిన కాకా 96వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన.. పేజి 2లో ▶

## జీఎస్టీ పెంచింది మీరే.. తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నదీ మీరే: హరీశ్‌రావు

హైదరాబాద్: మోసగించడం, దోచుకోవడంలో కాంగ్రెస్, భాజపా దొందూ దొందేనని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒక పార్టీది మోస చరిత్ర, మరో పార్టీది ద్రోహ చరిత్ర అన్నారు. చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు అని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండల భాజపా నేతలు హరీశ్‌రావు సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో సంగారెడ్డి జడ్పీ స్థానం తమ పార్టీదే అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గులాబీ జెండా ఎగురుతుందని చెప్పారు.






పేజి 2లో ▶

## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి



హైదరాబాద్: కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు. సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

పేజి 2లో ▶

## నా రాజీనామా ప్రచారం అవాస్తవం: దానం నాగేందర్



హైదరాబాద్: ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదు. నేనంటే గిట్టనివాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# నటులు కులదైవాలా

ఇద్దరు సినిమా వాళ్ల మధ్య ఎప్పటి నుంచో ఉన్న వైషమ్యాల నేపథ్యంలో శాసనసభలో చోటుచేసుకున్న ఒక సంఘటన... ఆంధ్రప్రదేశ్‌లో మరో సమస్యే లేనట్టుగా అదే ప్రధాన సమస్యగా మారడమేమిటి? శాసనసభలో చోటుచేసుకున్న సంభాషణలను రికార్డుల నుంచి తొలగించినా అదే అంశాన్ని పట్టుకొని వేలాడటమేమిటి? హవ్వ... నవ్విపోదురుగాక! ఈ ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితి చూస్తే జాలేస్తుంది. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్టుగా ఆయన నలిగిపోతున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని విడిగా చూడలేం. ఆంధ్రప్రదేశ్‌ను పట్టి పీడిస్తున్న కుల జాడ్యం వల్ల సమస్య కానిది కూడా సమస్యగా మారుతోంది. నిజానికి శాసనసభలో ఆ రోజు తెలుగుదేశం సభ్యుడు నందమూరి బాలకృష్ణ అన్న మాటలను కాదు %-% నిండు సభలో ఆయన ప్రవర్తించిన తీరును తప్పు పట్టాలి. బాలకృష్ణ శాసనసభకు ఎన్నికవడం ఇది మొదటిసారి కాదు. మూడో పర్యాయం. సభ మర్యాదల గురించి ఆయనకు తెలియదని అనుకోగలమా? చలువ కళ్లద్దాలను తలపైకి నెట్టి, రెండు జేబులలో చేతులు పెట్టుకొని ఆయన మాట్లాడటం సభా మర్యాదలను ఉల్లంఘించడమే! ఒకప్పుడు సభ్యుడు ఎవరైనా ఇలా ప్రవర్తించి ఉంటే సభాపతి తీవ్రంగా మందలించి ఉండేవారు. గతంలో సభ్యులు సభలో వార్తా పత్రికలు చదవడాన్ని కూడా సభాపతులు అనుమతించేవారు కాదు. ఇప్పుడా మర్యాదలు, సంప్రదాయాలు గాలికి పోయాయి. ఎన్టీఆర్ అంతటి వారు కూడా తను వాడిన మాటలకు సభలో ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరకు శాసనసభను బహిష్కరించాల్సిన తీవ్ర నిర్ణయాన్ని అప్పుడు ఆయన తీసుకున్నారు. ఆ రోజు కాంగ్రెస్ సభ్యురాలు నన్నపనేని రాజకుమారి ఎన్టీఆర్‌ను విమర్శిస్తూ ఒక కాగితం చూపించారు. 1983లో తన పార్టీ తరఫున తొలిసారి నెగ్గి ఎమ్మెల్యే అయిన రాజకుమారి సభలో తనను విమర్శించడాన్ని జీర్ణించుకోలేని ఎన్టీఆర్ 'ఆ కాగితాన్ని మడిచి...' అని ఇంకేదో అన్నారు. అంతే, అధికార కాంగ్రెస్ సభ్యులు ఆయనపై విరుచుకుపడ్డారు. క్షమాపణలు చెప్పాలని కోరారు. దీంతో అహం దెబ్బతిన్న ఎన్టీఆర్ విసవిసా నడుచుకుంటూ సభాపతి స్థానం వద్దకు వెళ్లి తన భుజంపై ఉన్న కండువాను పోడియంపై పెట్టి తన స్థానం వద్దకు వెళ్లి, తనకు జరిగిన అవమానానికి నిరసనగా శాసనసభను బహిష్కరిస్తున్నానని ప్రకటించి సభ నుంచి వెళ్లిపోయారు. నిజానికి ఎన్టీఆర్ అంత తీవ్ర నిర్ణయం తీసుకుంటారని తెలుగుదేశం పార్టీ వారెవరికీ తెలియదు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఎన్టీఆర్ సభకు హాజరు కాకూడదని నిర్ణయించుకోవడంతో చంద్రబాబు నాయుడే ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించారు. ఇది గతం! సభలో పాటించవలసిన నియమాలు, సంప్రదాయాలకు అప్పట్లో అంత విలువ ఉండేది. కాలక్రమంలో సభాపతులు తమ పట్టు కోల్పోతూ వచ్చారు. ముఖ్యమంత్రుల కనుసన్నల్లో పనిచేయడానికి అలవాటుపడ్డారు. ఇప్పుడు అసలు విషయానికి వద్దాం! నందమూరి బాలకృష్ణ ఆ రోజు చిరంజీవిని ఏమన్నారో స్పష్టత లేదు. కానీ... మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత సభలో సభ్యుడైన జగన్మోహన్‌రెడ్డిని మాత్రం పరోక్షంగా సైకోగాడు అని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. నిండు సభలో సహచర సభ్యుడిని సైకోగాడు అనడం, కళ్లజోడును తలపైకి నెట్టుకొని, జేబుల్లో చేతులు పెట్టుకొని మాట్లాడటం కచ్చితంగా అభ్యంతరకరమే. సభాపతి స్థానంలో ఉండిన ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు కూడా దీనిపై అభ్యంతరం చెప్పకుండా మౌనంగా ఉండిపోయారు. సభా నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అయినా చొరవ తీసుకొని బాలకృష్ణను సరిదిద్ది ఉండవలసింది. ఇవేమీ జరగకపోగా చిరంజీవిని ఉద్దేశించి బాలకృష్ణ అవమానకరంగా మాట్లాడినట్టుగా ప్రచారం జరిగింది. ఇంకేముందీ, కులాల కుంపట్లు రాజుకున్నాయి. మెగాస్టార్ చిరంజీవికి మద్దతుగా ఆయన అభిమానులు, బాలకృష్ణకు మద్దతుగా ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. చిరంజీవి తరఫున మాట్లాడిన కొందరైతే ఆయనను ఏమైనా అంటే చంపేస్తామని హెచ్చరించేదాకా ఆవేశపడిపోయారు. కమ్మ%-%కాపు కులాల మధ్య కుంపట్లు రాజుకోవడంతో ఆ మంటల్లో చలి కాచుకొనే ప్రయత్నాన్ని వైసీపీ వాళ్లు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉంది. కూటమి ప్రభుత్వంలోనూ, కూటమిలోనూ తాము ఆరాధించే పవన్ కల్యాణ్‌ది ప్రధాన పాత్ర అయినందున కాపులు ఆక్రోశపడ్డారు. ప్రతిగా కమ్మవాళ్లు కూడా స్పందించారు. ఈ రెండు కులాలనూ విడదీస్తే రాజకీయంగా లాభిస్తుందని భావించిన వైసీపీ నాయకులు తెర వెనుక నుంచి కాపులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సినిమా వేరు%-% రాజకీయం వేరు అన్నది మరుగున పడింది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రాజకీయాలు, సినిమా కలగాపులగం అయ్యాయి. అదే సమయంలో అధికారం కోసం, ఆధిపత్యం కోసం మూడు కులాల మధ్య పోరాటం మొదలైంది. రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీపై రెడ్ల పార్టీగా ముద్రపడలేదు. కాకపోతే అధిక శాతం రెడ్లు ఆ పార్టీకి మద్దతు పలికేవారు. జగన్‌రెడ్డి సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత రెడ్లు ఆయనను సొంతం చేసుకున్నారు. అదే సమయంలో మెజారిటీ క్రైస్తవులు కూడా జగన్‌ను తమ సొంతం అనుకున్నారు. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించిన నాటి నుంచి కమ్మ వాళ్లు ఆ పార్టీని తమ సొంత పార్టీగా భావించడం మొదలుపెట్టారు. పార్టీ నాయకత్వం చంద్రబాబు నాయుడి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆయన తనపై కుల ముద్ర పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని ప్రారంభించారు. అనుభవరాహిత్యంతోపాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా ఆయన విఫలమయ్యారు. తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి క్రమంగా రాజకీయాలకు దూరం జరిగారు.కమ్మ, రెడ్లతో పోల్చితే సంఖ్యా బలం అధికంగా ఉన్న కాపులను ఈ పరిణామం నిరాశపరిచింది. తమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడమేమిటి? అని మదనపడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రారంభించారు. దీంతో కాపులలో మళ్లీ ఆశలు చిగురించాయి. పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్న కాంక్ష వారిలో మళ్లీ చిగురించింది. అయితే 2019 ఎన్నికల్లో సొంతంగా పోటీకి దిగిన జనసేన పార్టీకి కేవలం ఒక్క సీటే లభించింది. రెండు స్థానాల్లో పోటీ చేసిన పవన్ కల్యాణ్ సైతం రెండు చోట్లా ఓడిపోయారు. అయినా ఆయన నిరాశ చెందకుండా పార్టీని కొనసాగించారు. దురదృష్టవశాత్తు ఆయన అభిమానుల వ్యాఖ్యలు, పవర్తన కారణంగా జనసేన అంటే కాపుల పార్టీగా ముద్రపడింది. అదే సమయంలో ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి కమ్మ కులస్తులను ద్వేషించడంతోపాటు ఆ కులానికి చెందిన ప్రముఖులను వేధించడంతో ఆ సామాజిక వర్గం వారంతా గంపగుత్తగా తెలుగుదేశం పార్టీకి జైకొట్టారు. తన బలం%-%బలహీనత గుర్తించిన పవన్ కల్యాణ్ తెలుగుదేశం పార్టీతో జతకట్టారు. చంద్రబాబుకు కూడా ఈ పొత్తు అనివార్యం అయింది. భారతీయ జనతా పార్టీ కూడా చేతులు కలపడంతో మూడు పార్టీలూ ఎన్డీయే కూటమిగా ఎన్నికలకు వెళ్లాయి. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఒకరకంగా వారిరువురికీ ఇది ఒక రాజకీయ అనివార్యత. ఈ తరుణంలో బాలకృష్ణ వ్యాఖ్యలు సరికొత్త వివాదాన్ని తెరమీదకు తెచ్చాయి. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి సినిమా పరిశ్రమలో కష్టపడి పైకి వచ్చిన చిరంజీవిని అవమానించారని పవన్ కల్యాణ్ సైతం ఎన్నో సందర్భాలలో అన్నారు. ఇప్పుడు ఏర్పడిన తాజా వివాదంతో.. 'ఆ రోజు ఏమీ జరగలేదు. జగన్‌రెడ్డి మమ్మల్ని బాగా చూసుకున్నారు' అని కొంత మంది జగన్ తరఫున వకల్తా పుచ్చుకొని మాట్లాడారు. అప్పట్లో జగన్‌రెడ్డి తన పట్ల అమర్యాదగా ప్రవర్తించి ఉండకపోతే కనీసం చిరంజీవి అయినా అప్పుడే స్పష్టం చేసి ఉండాల్సింది. అదేమీ జరగకపోవడంతో చిరంజీవికి అవమానం జరిగిందనే అందరూ భావించారు.

**కుటుంబాలు... కులాల కుంపట్లు...**

ఈ విషయం అలా ఉంచితే, ముఖ్యమంత్రి కుర్చీకోసం మూడు కులాల మధ్య మొదలైన ఆధిపత్య పోరు ఇప్పుడు మూడు కుటుంబాల మధ్య కేంద్రీకృతం అయింది. మెజారిటీ రెడ్లు, క్రైస్తవులు, ఎక్కువ మంది ముస్లింలు వైఎస్ రాజశేఖరరెడ్డి వారసుడిగా జగన్మోహన్‌రెడ్డిని మాత్రమే గుర్తించారు. రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిలను కూడా వారు ఆయన రాజకీయ వారసురాలిగా గుర్తించడం లేదు. ప్రతిగా కమ్మవారు నారా చంద్రబాబు కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు. కాపులు తమ సామాజిక వర్గానికి ఏకైక ప్రతినిధిగా కొణిదల కుటుంబాన్ని తలకెత్తుకున్నారు. నిజానికి ఈ మూడు సామాజిక వర్గాలలో రాజకీయంగా ఎందరో ఉద్దండులు ఉండేవారు. ఉన్నారు కూడా! రెడ్లలో నాయకులకు కొదవ లేదు. అయినా జగన్‌రెడ్డి రంగప్రవేశంతో వారంతా ద్వితీయ శ్రేణి నాయకులుగానే ఉండిపోవాల్సిన పరిస్థితి. కాపుల విషయంలో కూడా ఇదే జరిగింది. నిజానికి కొణిదల కుటుంబంలో ఎవరికీ రాజకీయ అనుభవం లేదు. రాజకీయంగా మూడు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన నాయకులు ఎందరో కాపుల్లో ఉన్నారు. అయితే చిరంజీవి కుటుంబ రంగప్రవేశంతో వారంతా వెనుకబడిపోయారు. కాపులు తమ నాయకుడిగా పవన్ కల్యాణ్‌ను మాత్రమే చూసుకోవడంతో చేసేదేమీ లేక ద్వితీయ స్థాయి నాయకులుగా ఉండిపోవడానికి వారంతా సిద్ధపడ్డారు. అధికారం కోసం ఈ మూడు కుటుంబాల మధ్య మొదలైన పోరు కులాల కుంపట్లను రాజేస్తోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత మాత్రాన సగటు కమ్మవారికి ఒరిగేదేమిటి? అలాగే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే రెడ్లు అందరూ లాభపడరు కదా? పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయితే కాపులలో పేదరికం అమాంతం పోదు కదా? ఈ విజ్ఞత లేకపోవడంతోప్రతిదీ వివాదమవుతోంది. సామాజిక కోణంలో సమస్య అవుతోంది. విచిత్రం ఏమిటంటే, ఈ మూడు సామాజిక వర్గాలలో కులాంతర వివాహాలు జరుగుతుంటాయి. కాపులు రెడ్డి%-%కమ్మలను పెళ్లి చేసుకుంటున్నారు. కమ్మ వాళ్లు రెడ్డి%-%కాపులను చేసుకుంటున్నారు. రెడ్లు కూడా అంతే. వియ్యం అందుకోవడానికి లేని అభ్యంతరం కలసి మెలసి సాగిపోవడానికి ఎందుకో అర్థం కాని విషయం. ఈ మూడు కుటుంబాలకు చెందినవారు ఇతర కులాల మద్దతు లేకుండా అధికారంలోకి రాగలరా? కడుపు నింపని కులం కోసం, ఈ మూడు కుటుంబాల కోసం కొట్టుకోవడాన్ని ఏమనాలి?

## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లాలాగూడకు చెందిన ఓ వ్యక్తి కోయంబత్తూరులో కారు అద్దెకు తీసుకునేందుకు గూగుల్‌లో సెర్చ్ చేశాడు. శివశక్తి కార్ రెంటల్స్ పేరు చూసి వెబ్‌సైట్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించాడు. రిజిస్ట్రేషన్ కింద రూ.149 చెల్లించాలని, ఏపీకే ఫైల్ పంపి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అది నిజమేనని నమ్మిన బాధితుడు రిజిస్ట్రేషన్ చేసుకొని రూ.149 చెల్లించాడు. ఏపీకే ఫైల్‌లో ఉన్న మాల్వేర్ ద్వారా ఓటీపీలు రాకుండా ఫార్వర్డ్ చేసిన సైబర్ మాయగాళ్లు.. బాధితుడి ఖాతాలోని రూ.1.98లక్షలు కాజేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లాలాగూడకు చెందిన ఓ వ్యక్తి కోయంబత్తూరులో కారు అద్దెకు తీసుకునేందుకు గూగుల్‌లో సెర్చ్ చేశాడు. శివశక్తి కార్ రెంటల్స్ పేరు చూసి వెబ్‌సైట్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించాడు. రిజిస్ట్రేషన్ కింద రూ.149 చెల్లించాలని, ఏపీకే ఫైల్ పంపి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అది నిజమేనని నమ్మిన బాధితుడు రిజిస్ట్రేషన్ చేసుకొని రూ.149 చెల్లించాడు. ఏపీకే ఫైల్‌లో ఉన్న మాల్వేర్ ద్వారా ఓటీపీలు రాకుండా ఫార్వర్డ్ చేసిన సైబర్ మాయగాళ్లు.. బాధితుడి ఖాతాలోని రూ.1.98లక్షలు కాజేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## కాకా వెంకటస్వామి మాట ఇస్తే తప్పరు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మొదటిపేజీ తరువాయి

కాకా చేసిన పనులు, సేవ గుర్తు చేసుకుంటే స్ఫూర్తి కలుగుతుందని అన్నారు.

2010 నుంచి 2014 వరకు కాకాతో గడిపిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్ కు పోటీ చేసే సమయంలో పెద్దపల్లి ప్రాంతంలో తిరిగినప్పుడు ప్రతి ఒక్కరూ అడుగడుగునా కాకా ను గుర్తు చేశారని అన్నారు ఎంపీ వంశీకృష్ణ.

కాకా మీద అభిమానంతో ప్రజలు తనను గెలిపించారు.. ఆయన బాటలోనే ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. డిల్లీలో ఎవర్ని కలిసినా తన పరిచయం కాకా పేరుతోనే మొదలవుతుందని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మందుకు సాగుతానని ఈ సందర్భంగా అన్నారు.

అంతకుముందు ట్యాంక్ బండ్ దగ్గర కాకా విగ్రహానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు,వివేక్, వాకిటి శ్రీహరి, ఎంపీ వంశీకృష్ణ,జానారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు.

## వాణిజ్య నౌక 'శివాలిక్'.. తొలిసారి విశాఖ పోర్ట్‌కు రాక

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: దేశానికి చెందిన వాణిజ్య నౌక 'శివాలిక్' దేశంలోనే తొలిసారి విశాఖపట్నం పోర్ట్‌కు రానుంది. వీఎల్‌జీసీ (వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్)గా గుర్తింపు పొందిన ఈ నౌకను భారత జెండా కింద 'షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' కొనుగోలు చేసింది. కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ సోమవారం విశాఖలో దీనికి స్వాగతం పలకనున్నారు. తన తొలి ప్రయాణంలో ఈ నౌక ఎల్పీజీని విశాఖపట్నం పోర్ట్‌కు తీసుకొస్తోంది.

భారత సముద్ర రవాణా వాణిజ్య రంగంలో 'శివాలిక్' కీలక పాత్ర పోషించనుంది. దేశీయ అవసరాలు తీర్చడంతోపాటు అంతర్జాతీయంగా గ్యాస్ రవాణాకి ఒక ముఖ్యమైన సాధనంగా ఉపకరించనుంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులనూ కేంద్ర మంత్రి ప్రారంభించనున్నారు. పోర్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ సామర్థ్యాల పెంపు, పర్యావరణహిత చర్యలతో 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'కు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టారు.

## నార్సింగిలో బీఎండబ్ల్యూ కారు బీభత్సం.. గాల్లోకి ఎగిరి పడిన మహిళ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నార్సింగి పరిధిలోని మైహోమ్ అవతార్ ఎదురుగా ఉన్న సిగ్నల్ వద్ద ఆదివారం సాయంత్రం ఓ బీఎండబ్ల్యూ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సిగ్నల్ వద్ద కారు, ద్విచక్రవాహనం ఆగి ఉన్న సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన బీఎండబ్ల్యూ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెనుక కూర్చున్న మహిళ గాల్లోకి ఎగిరి పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. ప్రమాదానికి కారణమైన అభిషేక్‌ను అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో వాహనం నడిపినట్టు గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని, కారులో ఉన్న వారిని విచారిస్తున్నారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ..

మొదటిపేజీ తరువాయి

ఆ పిటిషన్‌పై రేపు విచారణ జరగనుంది. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం ఎలాగైనా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరాలన్న కసితో ఉంది. బలంగా తమ వాదనలు వినిపించి కేసు గెలిచే ప్రయత్నాలు చేస్తోంది.

## ఆడుతూ కుప్పకూలుతున్న వైనం.. మహిళల్లోనూ ఆకస్మిక గుండెపోటు!

హైదరాబాద్ శివారులోని ఆదిభట్లలో ఓ మహిళ(66) ఇటీవల రాత్రి బతుకమ్మ ఆడారు. ఆయాసంగా ఉందని గదికి వెళ్లి పడుకున్నారు. కొద్దిసేపటికే ఛాతీలో నొప్పి రావడంతో వైద్యుడిని పిలిపించారు. అంతలోనే ఆమె తనువు చాలించారు. సంగారెడ్డిలో ఓ యువతి (24) సైతం బతుకమ్మ ఆడుతూ ఛాతీలో నొప్పితో కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. పురుషులతో పోల్చితే మహిళల్లో గుండెపోటు మరణాలు తక్కువ. మహిళల్లో ఈస్ట్రోజన్ హార్మోన్ వల్ల సహజ రక్షణ ఉంటుంది. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్(ఎల్‌డీఎల్)ని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ని వృద్ధి చేసి... గుండెకు రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చూస్తుంది. అయితే, వివిధ కారణాలతో మహిళల్లోనూ ఆకస్మిక గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముందే జాగ్రత్తలు తీసుకుంటే వీటిని నివారించవచ్చు అంటున్నారు.



## కోళ్లు.. గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా..కులగణనపై డీకే

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కులగణనకు వెళ్లే అధికారులకు ముందే తాను పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలను వారికి ఎన్ని కోళ్లు, గొర్రెలు, మేకలున్నాయి? ఎంత బంగారం ఉందనే వ్యక్తిగత ప్రశ్నలు, వివరాలు అడగవద్దని సూచించానన్నారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రజలు పంచుకోలేని వ్యక్తిగత ప్రశ్నలు అడిగవద్దని చెప్పినట్లు తెలిపారు. కానీ సర్వే నిర్వహించే అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందిన వారు కాబట్టి..ఆ సమయానికి వారు ఏమి చేస్తున్నారో తెలియదన్నారు.

రూ.420 కోట్ల అంచనా వ్యయంతో నిర్వహిస్తున్న ఈ సర్వే లో 60 ప్రశ్నల ప్రశ్నాపత్రం ఉందని..అందులో అడిగే అన్ని ప్రశ్నలకు ప్రజలు కచ్చితంగా సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం లేదని శివకుమార్ అన్నారు. సమాధానం చెప్పడం ఇష్టంలేకపోతే అధికారులు వారిని బలవంతం చేయకూడదని కోర్టు సైతం పేర్కొన్నట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అభ్యంతరాలను, ఖర్చును ప్రస్తావిస్తూ, ఎవరు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా కులగణనను పూర్తి చేస్తామన్నారు.

**విమానంలో కో పైలట్‌గా భాజపా ఎంపీ!**

2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరోసారి కులగణనను చేపట్టింది. సెప్టెంబరు 22న ప్రారంభమైన ఈ సర్వే అక్టోబర్ 7న ముగియనుంది.

## జీఎస్టీ పెంచింది మీరే.. తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నదీ మీరే: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

భాజపా, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే అని పేర్కొన్నారు.

"8 మంది ఎంపీలను గెలిపించారన్న కృతజ్ఞత కూడా భాజపాకు లేదు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలే కేంద్రానికి ప్రాధాన్యం. జీఎస్టీ పెంచింది మీరే.. తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నది మీరే. తెలంగాణకు కేసీఆర్, భారత రాష్ట్ర సమితినే శ్రీరామరక్ష. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు బుద్ధి చెప్పాలి" అని హరీశ్‌రావు అన్నారు

సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో రిజర్వేషన్లు లేక రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం జరిగిందని అందులో పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించలేదన్నారు. దీంతో వందలాది విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని వివరించారు. ఏపీలో మేనేజ్‌మెంట్ కోటా కింద 85 శాతం సీట్లు స్థానికులకే ఇస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయ లోపంతో 450 పీజీ సీట్లు ఆల్ ఇండియా కోటాకు వెళ్తున్నాయని తెలిపారు. మేనేజ్‌మెంట్ కోటాలో 85 శాతం స్థానిక రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలని.. ప్రస్తుతం విడుదల చేసిన పీజీ ప్రవేశాల నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త జీవో జారీ చేసి రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలన్నారు.

## బస్సు ఛార్జీలు పెంచితే బడుగుజీవులు ఎలా బతకాలి?

మొదటిపేజీ తరువాయి

బడుగు జీవులు ఎలా బతకాలో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"ఇప్పటికే విద్యార్థుల బస్సు పాసులు, టీ-24 టికెట్ ఛార్జీలను పెంచారు. కనీస ఛార్జీలపై 50 శాతం ధర పెంచడం అసమర్థ విధానాలకు నిదర్శనం. సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారు. ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ దివాలా తీసింది. సంస్థను గట్టెక్కించాల్సిందిపోయి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

## హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని అమీర్‌పేట్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, కుత్బుల్లాపూర్, చింతల్ సాయినగర్, మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

ములుగు జిల్లా ఏటూరు నాగారంలో అత్యధికంగా 11 సెం.మీ వర్షపాతం నమోదైంది. లింగాల(ఖమ్మం)లో 10సెం.మీ, మొగడంపల్లి(సంగారెడ్డి)లో 9.8 సెం.మీ, పల్లెగూడెం(ఖమ్మం)లో 8.98 సెం.మీ, మేడారం(ములుగు)లో 8.43 సెం.మీ, పుల్కల్(సంగారెడ్డి)లో 7.45 సెం.మీ, గూడూర్(జనగామ)లో 7.38 సెం.మీ, వికారాబాద్ జిల్లా ఖాసింపూర్, బషీరాబాద్‌లో 7 సెం.మీ, పెరుమాండ్ల-సంకీస(మహబూబాబాద్)లో 7 సెం.మీ, కొండాపూర్(సంగారెడ్డి)లో 6.48 సెం.మీ, మోమిన్‌పేట్(వికారాబాద్)లో 6.35 సెం.మీ వర్షపాతం, కూనారం(పెద్దపల్లి)లో 6.18 సెం.మీ, కాసిందేవిపేట(ములుగు)లో 8.78 సెం.మీ వర్షపాతం నమోదైంది.

**తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్**

బిహార్ నుంచి తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉంది. ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలో చాలా ప్రాంతాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన ఉంది. కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల భారీ వర్ష సూచన ఉంది.

ఈశాన్య, వాయవ్య అరేబియా సముద్రంలో శక్తి తీవ్ర తుపానుగా కొనసాగుతోంది. ద్వారకకు తూర్పుగా 530 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రేపు ఒమన్‌లో తీవ్రతుపాను తీరం దాటే అవకాశం ఉంది.

## ముగిసిన దసరా సెలవులు..

### విజయవాడ-హైదరాబాద్ హైవేపై వాహనాల రద్దీ

మొదటిపేజీ తరువాయి



చౌటుప్పల్ రూరల్: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. దసరా సెలవులు ముగియడంతో పల్లెవాసులు నగరబాట పట్టారు. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు ఒకదాని వెంట మరొకటి బారులు తీరాయి. దీంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. మరోవైపు ప్రయాణికులతో ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబరు 06 2025

# బెజ్జంకిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**బెజ్జంకి, కరపత్రం ప్రతినిధి**
రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్దీ ఉత్సవాలు, విజయదశమి వేడుకలు బెజ్జంకి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. 1925 విజయదశమి రోజున ఆవిర్భవించిన ఆర్ఎస్ఎస్, 2025లో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.
కార్యక్రమంలో భాగంగా సంచలన్ (కవాతు) నిర్వహించగా, స్వయంసేవకులు అడుగున భగవద్వజానికి పూలు చల్లి నీరాజనం అర్పించారు. అనంతరం జరిగిన సభలో బెజ్జంకి ఖండ సంపర్క ప్రముఖ ముదిగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "సమాజంలోని ప్రతి వర్గాన్నీ తరతమ భేదాలు లేకుండా సంఘటితం చేయడమే ఆర్ఎస్ఎస్ ప్రధాన ధ్యేయం. దేశ ఔన్నత్యం కాపాడే మహత్తర బాధ్యతను ఆర్ఎస్ఎస్ నిర్వర్తిస్తోంది. గ్రామాలలో ప్రతిరోజూ జరిగే శాఖల్లో వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, సేవాభావం పెంపొందించే శిక్షణ లభిస్తోంది," అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్, ఖండ కార్యవాహ గూడెపు సుమన్, ఖండ ప్రచార ప్రముఖ రమేష్, కరివేద మహిపాల్ రెడ్డి, కొలిపాక రాజు, టౌన్ అధ్యక్షులు సంగ రవి, దోనె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ గడ్డం వెంకట్ స్వామి 96వ జయంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
స్వర్గీయ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ. ..
గడ్డం వెంకట్ స్వామి ఆయన ఏ స్థాయిలో ఉన్న ప్రజల పక్షమే నిలబడి ఆయన ఏ నిర్ణయం తీసుకున్న కోట్లాదిమందికి మేలు జరిగే విధంగా పనిచేస్తూ నిరంతరం పేదల కార్మికుల సంక్షేమం కోసం పని చేసిన గొప్ప వ్యక్తియన్నారు. వెంకటస్వామి తెలంగాణ ఉద్యమకారుడుగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వారని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో హాజరైన జిల్లా కాంగ్రెస్ శ్రేణులు మారెల్లి రాజి రెడ్డి, సాగంటీ శంకర్, చాట్ల సదానందం, నాచగోని దశరథం గౌడ్, మార్కరాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి , అనుము రాములు, కొమ్ము ఓదెలు, సారయ్య నాయక్, మెరుగు రాజేశం, ఇరికి మహేష్, పరకాల ప్రశాంత్ గౌడ్, బూర్ల సంపత్, బొట్టుకు మల్లేష్, పోతు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల స్వాధీనం

## - బాధితుల ఆందోళన



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
కొండాపూర్ లోని వివాదాస్పద స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుంది. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి కేటాయించిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వమే తిరిగి లాక్కోవడం పట్ల బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉండడానికి నీడ కోల్పోయిన తమ కుటుంబాలను ఆదుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# యువకుడిపై బీరు సీసాతో దాడి

## - పైడిమడుగులో పాత కక్షలు

**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల మండలం పైడుమడుగు గ్రామంలో శనివారం రాత్రి మద్యం సేవిస్తున్న క్రమంలో పాత కక్షలతో వినయ్ అనే యువకుడు రాజేష్ అనే మరో యువకుడి మెడపై బీరు సీసాతో దాడికి పాల్పడ్డాడు. స్థానికులు గాయపడిన రాజేష్ ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, కరపత్రం ప్రతినిధి**
మానకొండూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ ఆదివారం బెజ్జంకి మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. ఇందులో భాగంగా గూడెం, బేగంపేట్, బెజ్జంకి గ్రామాల్లో పర్యటించారు. గూడెం గ్రామానికి చెందిన నారెడ్డి సుదర్శన్ రెడ్డి తండ్రి నరసింహ రెడ్డి, బేగంపేట్ గ్రామానికి చెందిన బెజ్జంకి రామయ్య, ఇబ్రహీం, ఎల్లయ్య, మండల కేంద్రానికి చెందిన మహంకాళి రాజయ్య, పుర్మ నర్సవ్వ, బెజ్జంకి గ్రామానికి చెందిన పర్శరాములు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను డా. రసమయి బాలకిషన్ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బాధిత కుటుంబాల పట్ల పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటాం. మానవత్వం



మనమందరినీ ఒకే తాటిపైకి తెస్తుంది" అని పేర్కొన్నారు.
బాలకిషన్ వెంట భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, మాజీ ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, మాజీ మండల అధ్యక్షులు రావుల



రామకృష్ణ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్లు ముక్కిస తిరుపతి రెడ్డి, హన్మండ్ల లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డీ.టి. రాజు, పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, వంగల నరేష్, నాయకులు గుబీరె మల్లేశం, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల్. శేఖర్ బాబు, యూత్ అధ్యక్షులు బిగుల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బూతు పదాలకు కేరాఫ్ అడ్రాస్ రసమయి బాలకిషన్.....

## - మండల కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణ

**బెజ్జంకి, కరపత్రం ప్రతినిధి**
పచ్చి బూతులు మాట్లాడే అలవాటు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు ఉందని, ప్రజల్లో ఉనికి కాపాడుకోవడం కోసం మాట్లాడాలన్న దురుద్దేశంతో మతిభ్రమించి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకుడు జనగాం శంకర్ లు మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే రసమయి మతిభ్రమించి ఎమ్మెల్యే కవ్వంపల్లి పై మరియు వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా సభ్య సమాజం తలదించుకునేలా పదజాలాన్ని వాడుతూ దిగజారి మాట్లాడడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారన్నారు. డాక్టరేట్ చదివినానని చెప్పుకునే రసమయి ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జర్నలిస్టులను ప్రతిపక్ష పార్టీ నాయకులను యువజన సంఘం నాయకులను ఎలాంటి బూతులతో మాట్లాడారో ప్రజలకు తెలుసని ప్రశ్నించిన నాయకునిపై రెండుమార్లు కేసులు పెట్టావాని, నీపై కేసు నమోదు అయితే అప్పటి మంత్రి కాళ్ళు



పట్టుకొని, అప్పటి ఎస్సై ని బెదిరించి కేసు మాఫీ చేసుకున్న పిరికి వానివని అన్నారు. నీ బాగోతం అందరికీ తెలుసని ఆరోపించారు. మా ఎమ్మెల్యే ఏ ఒక్కరిని బూతు మాట తిట్టలేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏ ఒక్క పని చేయని రసమయికి నాయకులను విమర్శించే అర్హత లేదని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే పై వ్యక్తిగత దూషణలు చేయడమే కాకుండా కుటుంబాన్ని లాగడం రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. గంజాయి గురించి మాట్లాడే అర్హత నీకు లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకటి వెళ్ళాతో తొలగిస్తున్నారని, ధైర్యం ఉంటే పరీక్షలు చేసుకుందామని, ఎవరి ఒంట్లో ఆనవాళ్లు ఉంటాయో తెలుస్తుందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఆరు నియోజకవర్గాల్లో ఆరింటికి ఆరు కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని నాయకుల స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసేందుకు అభ్యర్థుల్లో తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ సర్దుబాటు చేస్తున్నామని కానీ టిఆర్ఎస్ పార్టీలో నిలబడేందుకు



అభ్యర్థులే దొరకడం లేదని చేశారు. రసమయి బాలకిషన్ స్థానికుడు కాదని ఏదో తెలంగాణ ఉద్యమం కోసం పోరాడాడనున్న కృతజ్ఞతలు మానకొండూర్ నియోజకవర్గంలో రెండు మాటలు గెలిపించామని ఆయన చేసింది శూన్యమని ఆయన ఆస్తులు మాత్రం పెంచుకున్నాడని తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. మరొక్కసారి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి పై నోరు జారితే చూస్తూ ఊరుకోమని, మీకు దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని హితవు పలికారు. నిన్న నీవు మీడియా సమావేశంలో నియోజకవర్గంలో ఒక్క మండలంలో గెలిచిన రాజకీయ సన్యాసం తీసుకుంటానని పరకాల పలికావని ద ఆ మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రోడ్డ మల్లేశం, రావుల నరసయ్య, జెల్ల ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, గూడెల్లి శ్రీకాంత్, అడుగని నరసింగా రావు, ఇస్కిల్ల ఐలయ్య, బోనగం రమేష్, మచ్చ కుమార్, కొంకటి రాములు, దొమ్మటి శ్రీహరి, కర్రావుల సందీప్ వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టరేట్ ముందు రేవా మహా ధర్నా

- చావో,రేవో ప్రభుత్వం తేల్చే వరకు కొనసాగింపు
- కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి.

**కరీంనగర్ కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 5**
ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల,ఉపాధ్యాయుల బకాయిల సాధన కోసం.
2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 7న కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా తలపెట్టామని రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోహెడ చంద్రమౌళి సుంకిశాల ప్రభాకర్ రావు తెలిపారు.



ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్ మరియు గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెడుతున్నందున ఈ ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.
ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేద్దామని అన్నారు. ఈ ధర్నాకు జగిత్యాల, రాజన్నసిరిసిల్ల మరియు పెద్దపల్లి జిల్లాల నుండి నుండి సుమారు 200 మంది సభ్యులు అధిక సంఖ్యలో హాజరవుతారని అన్నారు.

# కోనరావుపేట మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ



- కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికల పర్వం
- కాంగ్రెస్ పార్టీలో పలువురు మాజీ సర్పంచులు చేరిక
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ కరపత్రం ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి మాజీ సర్పంచ్ కొక్కుల నర్సయ్య-భారత, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు సంకోజి సత్తయ్య,, శివంగలపల్లి మాజీ సర్పంచ్ సురేష్ లు సుమారు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కోనరావుపేట్ కరపత్రం ప్రతినిధి**

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కొనరావుపేట మండల కేంద్రంలో మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నహక సమావేశంలో పాల్గొన్న విప్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మాజీ సర్పంచ్ లు
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విప్



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం కొనారావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య కమ్యూనిటి హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు.. వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తోందన్నారు.కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు..ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు..
ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉండాలన్నారు..
పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు..ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు..

### కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

మామిడిపల్లి మాజీ సర్పంచ్ కొక్కుల నర్సయ్య-భారత, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు సంకోజి సత్తయ్య,, శివంగలపల్లి మాజీ సర్పంచ్ సురేష్ లు సుమారు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..

# మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు.







**ముస్తాబాద్ కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 5.**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో కండ పథ సంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ సంచాలకులు నిరంజనాచారి, జిల్లా సంఘ సహకార్య నిర్వహక్ పద్మా రెడ్డి, కండ కార్య నిర్వాహక్ జిల్లెల్ల కరుణాకర్లు మాట్లాడారు. కేశవరావు వంటి ప్రముఖ గొప్ప మేధావులు హిందూ సమాజాన్ని కాపాడుకోవడానికి చేసిన ఆలోచన 1925 లో పునాదివేసి నిర్మించిన ఆర్ఎస్ఎస్ సంఘం ప్రపంచంలోనే 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని అత్యధిక సంఘ సేవకులను కలిగిన అతిపెద్ద సంఘం ఆర్ఎస్ఎస్ అని వివరించారు . దేశంతో పాటు ప్రపంచంలోని హిందూ సమాజాన్ని కాపాడుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. వ్యక్తి నిర్మాణం , కుటుంబవ్యవస్థను కాపాడుకోవడం,సమాజ సేవ చేయడం, ప్రకృతి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం వంటి ముఖ్య ఉద్దేశాలే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని వివరించారు. ఆదివారం నిర్వహించిన ఖండ కార్యక్రమం సంఘ సేవకుల మనోధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని పెంచి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పురవీధుల గుండా దేశభక్తి గీతాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఖండ పథ సంచాలన్ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండలం తో పాటు, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల నుండి 190 మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, మరియు సంఘ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# అబద్ధాలకు మైసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

-అడ్డగోలు హమీలిచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
-కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును ప్రతి గడపకు తీసుకువేళ్తాం
-కాంగ్రెస్ మైసాలను ప్రజలకు వివరిస్తాం
-మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్





**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
అబద్దాలకు మైసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హామీలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు అన్నారు. ఆదివారం స్దానిక తిలక్ నగర్ విజయమ్మ నిలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడంలేదని దీనిపై స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్, ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడ అధికారంలోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరిపాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార్యకర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ గారి పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మైసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఆనంతరం డివిజన్ లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులందించారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, చెలకలపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, ఇంజపురి నవీన్ కుమార్, నారాయణదాసు మారుతి, శ్రీనివాస్, మేడి సదానందం,వాసు, శ్రీనివాస్, వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, కనకలక్ష్మి, గుర్రం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత( పోరెడ్డి )కు రెడ్డి సంఘం, లయన్స్ క్లబ్ వారిచే సన్మానం

**కరీంనగర్ కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 5**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునుర్ లో పనిచేస్తున్న పోరెడ్డి దామోదర్ రెడ్డి అనే ఇంగ్లీష్ టీచర్ కి ప్రతిష్టాత్మక నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 గాను ఎంపిక చేసి. ఈ అవార్డు ను శారద ఎడ్యుకేషనల్ సోసైటీ హైదరాబాద్ వారిచే సెప్టెంబర్ 25తేదీన హైదరాబాద్ లకడిక పూర్ లోని భాస్కర అడిటోర్మ్ లో జరిగే కార్యక్రమం లో అందజేసారు.శారద ఎడ్యుకేషన్ సోసైటీ ప్రతీ ఏడాది దేశవ్యాప్తంగా ఉత్తమ బోధన పద్ధతులు, సృజనాత్మ క ఆవిష్కరణలు, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసిన వారిని గుర్తించి ఈజాతీయ అవార్డు ను



అందజేసింది.ఈసందర్భంగా ఈ రోజు ఆల్కపురి కాలనీ రెడ్డి సంఘంఆధ్వర్యంలో పెద్దలు సాయిరెడ్డి, మెడికల్ లక్మమారెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వీణవంక సహదేవా రెడ్డి వాకర్స్ అధ్యక్షులు సమ్మి రెడ్డి, రామ్ రెడ్డి, లయన్స్ క్లబ్ కాంతలా రాజిరెడ్డి ఇతర పెద్దలు పోరెడ్డి దామోదర్ రెడ్డిని సన్మానించి మెమోంట్ అందజేశారు
విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషికి జాతీయ స్థాయిలో గౌరవ ప్రధమైన నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరమైన విషయంఅని రెడ్డి సంఘం బాధ్యులు సాయి రెడ్డి, మెడికల్ లక్మమారెడ్డి, భాస్కర్ రెడ్డి, మరియు వీణవంక మాజీ జడ్పీటీసీ సహదేవా రెడ్డి, సమ్మి రెడ్డి ఇతర పెద్దలు తెలియజేసారు. పోరెడ్డి దామోదర్ రెడ్డి జాతీయ స్థాయి అవార్డు రావడం ఆల్కపురి కాలనీ కరీంనగర్ పెద్దలు, సభ్యులు, మిత్రులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.

# కార్మిక వర్గానికి కాక సేవలు వెలకట్టలేం



- ఐఎన్టీయూసీ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్
- 98వ కాకా జయంతి కార్యక్రమం

**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
కార్మిక వర్గానికి కాక సేవలు వెలకట్టలేమని ఐఎన్టీయూసీ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో 96వ జయంతి సందర్భంగా వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. కార్మిక నేతగా, కార్మిక శాఖ మంత్రిగా ఈ దేశ కార్మిక వర్గానికి కాక వెంకట స్వామి చేసిన సేవలు మరువలేనివనీ కొనియాడారు. సింగరేణి కార్మికులు అనుభవిస్తున్న హక్కుల వెనుక ప్రత్యక్షంగా పరోక్షంగా ఆయన ప్రమేయం ఉందన్నారు. బిఐఎఫ్ఆర్ లో పోయిన సింగరేణినీ 400 కోట్ల పైచిలుకు సహాయాన్ని చేపించి గట్టెక్కిచ్చిన కార్మిక నేత అన్నారు. కార్మిక నేతగా, కార్మిక మంత్రిగా తన సేవలను అందించిన వ్యక్తి కాకాయని ఆయన కొనియాడారు.
ఐఎన్టియూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అయిరెడ్డి సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సలిగామ మల్లేష్, తోకల సమ్మయ్య,చిలుముల అవినాష్, బధావాత్ హరిహరన్, వాసాల అశోక్, జాన్, వంగ సురేష్, తోడే తిరుపతి, రెడ్డి రాజుల తిరుపతి, మధుసూదన్, సదానందం,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరంతో మహిళ మృతి



**మంథని, కరపత్రం ప్రతినిధి**
మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన మహిళ చిందం శారద (37) విష జ్వరంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శారద పది రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నారు. పలు ఆసుపత్రులలో చికిత్స అందించినా జ్వరం తగ్గకపోవడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. విష జ్వరంతో పాటు ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో అవయవాలు దెబ్బతిని ఆదివారం ఉదయం ప్రాణాలు విడిచారు.

# ముసుకుల సురేందర్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**మంథని, కరపత్రం ప్రతినిధి**
మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముస్కుల సురేందర్ రెడ్డి ని ఆదివారం ఘనంగా సన్మానించారు. మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అభినందిస్తూ కన్నాల నాగారం మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సమ్మయ్య మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్ సురేందర్ రెడ్డి ని సన్మానిస్తూ అందరితో కలుపుకోరుగా ఉంటూ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడిగా రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న ముందుండే వ్యక్తి అని వారు కొనియాడారు. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ సంఘం ఎంతో అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో అభిమానంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# 8వకాలనీ యాదవ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**యైటింక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిధి**
న్యూమారేడుపాక 20డివిజన్లో శ్రీ నాగుల మల్లికార్జున స్వామి ఆలయంలో 8వ కాలనీ యాదవ సంఘం రిజిస్ట్రేషన్ పూజా కార్యక్రమం ఆనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో హడక్ కమిటీఅధ్యక్షులు గడ్డం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి దొరగాండ్ల సాంబమూర్తి యాదవ్, రేషవేని కేశవులుయాదవ్ లతో కలిసి రామగుండం నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ... యాదవ కుటుంబ సభ్యులను ఒకతాటిపైకి తీసుకువచ్చి కష్టసుఖాల్లో మేమున్నామనే భరోసాను కల్పించి నిరుపేద ప్రతిభ గల విద్యార్థులకు చదువులో ప్రోత్సాహం అందించి, త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏమి నియమించుకొని అన్ని రంగాలలో యాదవ కుటుంబ సభ్యులు ముందుండేలా ప్రోత్సహించుటకు సంఘ నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సంఘ అభివృద్ధికి మన ఐక్యతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ల సత్యం యాదవ్, కొమ్మ కుమార్ యాదవ్, చెవ్వ మల్లయ్య, యాదవ్, పల్లె కొమురయ్య, యాదవ్, మల్లెత్తుల నాగరాజుయాదవ్ , తమ్మినవేన కుమార్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, రాజన్న యాదవ్, సాయి కృష్ణ యాదవ్, కిరణ్ యాదవ్, రాహుల్ యాదవ్, సృజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.